
95814 19999
# చట్టం సాహితీ లోకం

## ప్రయోజనాల చింత చిగురు



పల్లెటూర్లలో విరివిగా కనిపిస్తాయి
చింత చెట్లు
వసంతకాలంలో వేస్తాయి లేత చిగుళ్ళు
చెట్లెక్కి తెంపేవారు అప్పటి ఆడపిల్లలు
తేలికపాటి పులుపు, వగరు కలగలిసిన లేలేత ఆకులు
ప్రకృతి సిద్ధంగా లభించే ఈ చిగురుటాకులు
ఇప్పటివరకు కల్తీ లేనివి ఇవే అంటే కావేమో అతిశయోక్తులు
చింతచిగురు పప్పు అనగానే వేస్తారు లొట్టలు
రొయ్యల్లో వేసుకుంటే లాలాజలం తెగుతుంది కట్టలు
ఉన్నాయి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు
జీర్ణక్రియ మెరుగుపరుస్తుందని చెబుతున్నారు వైద్య నిపుణులు
కలవు యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు
బహు బాగా తగ్గుతాయి కీళ్ల నొప్పులు, వాపులు
చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి యాంటీ ఆక్సిడెంట్లు
అందుకే ఆరోగ్యంగా ఉండేవారేమో
మన పూర్వీకులు
భూములకు విలువ పెరిగి కొట్టి వేస్తున్నారు
ఈ తరం ప్రజలు
అందుకే పల్లెల్లో అయినా
పట్టణాలలో అయినా వెచ్చించవలసి వస్తుంది ఎక్కువ డబ్బులు
తెలియ చెప్పాలి ఇప్పటి సమాజానికి పెద్దలు
ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయని తెలిస్తే
తెగబడతారేమో కల్తీ రాయుళ్ళు

పేరు:- రవీంద్రబాబు అరవా
ఊరు:- హైదరాబాద్



95814 19999
# చట్టం సాహితీ లోకం

## మనజాతీయ జెండాకి ఆధారం- అశోక చక్రం



1
సత్య ధర్మ అహింసలనిథిగ
సార నాథ్ స్థూపంబు నున్నది
చేరె దేశ పతాకమందున
ఘన మన అశోక చక్రం

2.
"సత్యమేవ జయతే"అనంగ
దేశ స్వేచ్ఛకు నెలకు ముందే
భరత జెండా నడిమి చేరగ
అశోక చక్రం చిహ్న మాయెను
విలువలెన్నో వెలువరించెను

3.
ధర్మచక్రం జాతి బంధం
భరత దేశపు మూలగంధం
దేశ ప్రభుతకు ముఖ్య సాక్ష్యం
కరెన్సీలో ధర్మచక్రం

4.
చక్ర మందున రేకులెన్నగ
అల చతుర్వింశతిగ నిలిచెను
జనుల శ్రేయము కోరు భావాల్
అనుసరించే ఆప్త నుడులివె!

5
కూర్మి, ధైర్యం, భక్తి తత్వం
శాంతి, సాయం, సత్యధర్మం,
సానుభూతియు, నమ్మకంబును
చాటె అశోక చక్రమిదియె

రచన:
మహేంద్రాడ సింహాచలాచార్య
స్కూల్ అసిస్టెంట్ తెలుగు
(టెక్కలి) శ్రీకాకుళం జిల్లా
9703483648

95814 19999
# చట్టం సాహితీ లోకం

## అమ్మ ప్రేమ అజేయం..!



నర్మదా నది విహారాయాత్ర లో
అకస్మాత్తుగా వచ్చింది
అనుకోని అకాల వర్షం
బోటును ముంచింది
విషాదం మిగిల్చింది
కాని
అమృత సమానమైన
అపురుపమైన
అదృష్టవంతమైన
అమ్మ ప్రేమను తగ్గించలేక పోయింది
ఆపలేక పోయింది.
కానీ విధి గెలిచింది
తల్లి బిడ్డల ప్రాణాలు తీసుకుంది.
కానీ ప్రేమను విడదీయ లేకపోయింది.
తల్లి గుండెపై బిడ్డను పట్టుకొని
బిడ్డను బ్రతికించాలని
ప్రాణం నిలబెట్టాలని
పడేను ఆరాటం
చేసేను పోరాటం.
బిడ్డపై ఎంత ప్రేమ తల్లికి.
ప్రతి బిడ్డ
ప్రతి కొడుకు
తన తల్లిని,తండ్రిని గుర్తుచేసుకోవాలి
నిత్యం ప్రేమించాలి
గౌరవం ఇవ్వాలి
ఆప్యాయత పంచాలి
జీవిత చరమాంకంలో
అనాథ శరణాలయమునకు పంపకుండా
ఒంటరిగా మిగల్చకుండా
బాధ్యతగా చూసుకుంటే
వారి జన్మ ధన్యము
జీవితం ప్రశంసనీయము.

డా.యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం.
-



95814 19999
# చట్టం సాహితీ లోకం

## సత్యం.. శివం..సుందరం



( Kindness.. Beauty & Truth
- - Albert Einstein)

"సత్యం , శివం , సుందరం"
మానవ జీవన మార్గాలు.
నిత్య అనుసరణీయం..
సదా చార సద్గుణాలు.

బుర్భుధ ప్రాయమైన
జీవన యానంలో..
సత్యం.. సదా రక్షగా నిలుస్తుంది.
సత్య వాక్కు, సత్య ప్రవర్తన..ఆదర్శ నీయం.

నిజాయితీ..మనిషిని
ఉన్నతునిగా, ఉదాత్తునిగా
తీర్చి దిద్దుతుంది.నీతి మంతునికి
నిజాయితీ.. నిలువుటద్దం.

సౌందర్యం.. రెండు రకాలు
బాహ్య సౌందర్యం మొదటిది.
అది..చిరకాలం మనదు
కాలంతో బాటు కరిగి పోతుంది.

రెండవది..అంతః సౌందర్యం
మనిషి హృదయం నుండి
జనించి..జ్వలించేది.
కలకాలం.. చెదరక నిలిచేది.

" సత్యం.. శివం..సుందరాలు "
అన్ని వర్గాలు , అన్ని జాతులు..
అందరూ పాటించ తగిన సూత్రాలు..
సర్వామోద, సార్వ జనీన మంత్రాలు.

విజయకుమార్ గడియా
బెంగుళూరు.

95814 19999
# చట్టం సాహితీ లోకం

## రోడ్డు మీద బతికే నీడలు



రోడ్డున తిరిగే దేహాలు, దిక్కుతోచని దీపాలు
జడలు కట్టిన చిక్కు వెంట్రుకలు, దుమ్ము కొట్టిన మొహాలు
మాసిన గడ్డం, చిరుగుల చీర, చిరిగిన చొక్కా
గాలికి రెపరెపలాడే ఎండిన గాలిపటాలు వీరు

వాన ఎందుకు తడుపుతోందో తెలియని శూన్యం
మండుటెండలో కాలిన పాదాలకు చెప్పుల జాడ లేదు
చలికి వణికే దేహానికి చిరిగిన గోనెసంచే దుప్పటి
ఆకలి మంటకు అలమటించే అనాథల ఆక్రందన వినేవారేరి?

కళ్లలో గూడుకట్టిన అయోమయపు మబ్బులు
చూపుల్లో స్థిరపడిన బిత్తరపాటు, చెదిరిన భయం
పగలు రాత్రి తేడా తెలియని చెదిరిన కాలం
మంచి చెడు విచక్షణ మరిచిన గాయపడిన ఆత్మలు

ఫుట్‌పాతే ఇల్లు, ఆకాశమే కప్పు
కాలిబాట రాళ్లే పరుపు, గులకరాళ్లే దిండు
ఆకలితో, మలమూత్రాల మధ్య మౌన సహజీవనం
చూసే ప్రతి హృదయాన్ని తూట్లు పొడిచే కళేబరాలు ఇవి

పేరు లేదు, ఊరు లేదు, బంధం లేదు, భాష లేదు
అయినా ఆగని ఒక మౌనపోరాటం నడుస్తూనే ఉంది
ఇది నా బాధ అని ఎవరికి చెప్పుకోలేని నిస్సహాయత
ఎవరేమన్నా తిట్టినా, కొట్టినా, ఉమ్మినా, ఛీదరించినా
బదులు పలకని పెదవులు, శూన్యంలోకి చూసే కళ్లు

తలవంచుకొని నడుస్తారు, తల పైకెత్తి నడుస్తారు
ఎందుకో తెలియని నడక, ఎక్కడికో తెలియని పయనం
కొన్నిసార్లు తమలో తామే మాట్లాడుకుంటారు
పాత జ్ఞాపకంతోనో, కొత్త భ్రమతోనో గొడవ పడతారు

ఒక్కసారి గుండెలు పగిలేలా బిగ్గరగా అరుస్తారు
కారణం లేకుండా వెర్రిగా నవ్వుతారు
చప్పట్లు కొడతారు, సంబరం ఎందుకో తెలియదు
"ఏమైంది?" అని ఆత్రుతతో, భయంతో ఎవరైనా అడిగితే
నిశ్శబ్దంగా అక్కడి నుంచి వెళ్లిపోతారు
మనుషుల మీద నమ్మకం చచ్చిపోయిన మనసులు అవి

అభాగ్యులలో అభాగ్యులైన అనాథ ఆడపిల్లలు
మనసు చెదిరితే ఆ రోడ్డే వారికి నరకకూపమవుతుంది
కామంతో చూసే కళ్లు, కర్కశంగా తాకే చేతులు
రక్షణ లేని దేహంపై ప్రతిరోజూ దాడి జరుగుతూనే ఉంది
ఎవరికి చెప్పుకుంటుంది తన గోడు?
ఎవరు వింటారు ఆ మూగ రోదనను?

అయ్యో, అంతకన్నా దారుణం ఇంకొకటి ఉంది
కడుపుతో కనిపించే కన్నీటి దీపాలు కొందరు
గర్భం ఎలా వచ్చిందో తెలియని అయోమయం
బిడ్డను ఎందుకు కన్నారో తెలియని శూన్యం
తమ దేహమే భారమైన వారికి కడుపులో మరో ప్రాణం ఇంకెంత భారం?

తనకు అన్నం లేని తల్లి, పుట్టే బిడ్డకు ఏమిస్తుంది?
తనకే దిక్కు లేని తల్లి, పసిగుడ్డును ఎలా కాపాడుతుంది?
ఒక్కసారి ఆలోచించండి
ఆ రోడ్డు మీద పుట్టే ఆ పసికందు భవిత ఏమిటి?
తల్లికి తెలియని తల్లితనం, బిడ్డకు దొరకని భద్రత
ఇది ఒక బతుకు కాదు, రెండు బతుకుల శాపం

గుండె తరుక్కుపోతుంది ఈ దృశ్యం కనిపించిన ప్రతిసారీ
వీరు పిచ్చివాళ్లు కాదు సుమా
మనం పట్టించుకోని సజీవ గాయాలు
మన నిర్లక్ష్యం మిగిల్చిన నీడలు
మన మానవత్వం మరిచిన మచ్చలు ఇవి

జడలు కట్టిన ఆ వెంట్రుకల్లో ఇరుక్కున్నవి
చెప్పుకోలేని కన్నీటి కథలు, మరిచిన బంధాల జ్ఞాపకాలు
విడదీయాలన్నా విడిపోని బతుకు చిక్కుముడులు అవి
ఒక్కసారి తల దువ్వి, ప్రేమగా నిమిరితే చాలు
ఆ కళ్లలో మెరిసే కాంతి చూడాలి

ఒక్క ముద్ద అన్నం పెట్టండి చాలు
ఒక్క గ్లాసు మంచినీళ్లు ఇవ్వండి చాలు
ఒక్క మాట ఆప్యాయంగా పలకరించండి చాలు
వాళ్లను చూసి నవ్వకండి, రాళ్లు విసరకండి

మానసిక స్థితి సరిలేని ఆడపిల్లలు, గర్భవతులు కనిపిస్తే
వెంటనే ఎమర్జెన్సీ 112కు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు కాల్ చేయండి
ఒక్క ఫోన్ కాల్ రెండు ప్రాణాలను కాపాడుతుంది
రోడ్డు మీది నీడలకు మనమే వెలుగై నిలవాలి

మనిషన్నాక మనిషికి తోడవ్వండి
చెదిరిన మనసులకు చేయూతనిద్దాం
చీకటి బతుకుల్లో మనం చిరుదీపం వెలిగిద్దాం
ఎందుకంటే వాళ్లూ మనలాంటి మనుషులే

బహుదూరపు బాటసారులు
గులక పరుపుల వాసులు

రచన: ఆనగల్లు మునిరత్నం
శాక్యముని ఫౌండేషన్,
వ్యవస్థాపకులు
9963288544

95814 19999
# చట్టం సాహితీ లోకం

## దేహళీదీప న్యాయం



అంధకారం అజ్ఞాన రూపం,
దీపం జ్ఞాన స్వరూపం!

దేహళీ అనగా గడప అని అర్థం,
ఇంటి గడపపై పెట్టిన దీపం,
ఇంటా బయటా చీకటిని తరిమేయడం,
అంతటా వెలుగును ప్రసరింప జేయడం!

ఇంటిలోని దీపం ఇంటికే పరుమితం,
ఇంటి గడపపై దీపం ఇల్లంతా కాంతిమయం!

ఒకే సమయంలో,
రెండు విభిన్న సందర్భాలలో,
న్యాయం తేల్చాల్సిన విధానంలో,
ఉపయోదించేది దేహళీదీప న్యాయం!

ఇరువురికీ న్యాయం,
ఎవరికీ వలదు అన్యాయం!

ఇరుపక్షాల సమాన ధర్మం,
ఏ పక్షమునకు ఉండదు అధర్మం!

పండితులు,పామరులు
కటికపేదవాడు,కలిగినవాడు
పాలించే రాజైనా, పనిచేసే బంటైనా
సామాన్యులైనా, అసమానులైనా
ఎవరైనా,ఎప్పుడైనా
దేహళీదీప న్యాయమందు,
అందరూ సమానులే,
అందరికీ సమాన్యాయమే!

వెంకటేశ్వర్లు కొక్కంటి,
తెలుగు ఉపాధ్యాయులు,
ఏ.పి.మోడల్ స్కూల్,
దుత్తలూరు, నెల్లూరు జిల్లా.

95814 19999
# చట్టం సాహితీ లోకం

## 14 వ సంతానంగా డా.బిఆర్.అంబేద్కర్... (పార్టు..2)



రాత్రింబవళ్లు రాజ్యాంగ గ్రంథాల్లో మునిగి
దేశానికి ధర్మచక్రం తిప్పిన ధైర్యశాలి..!

వారి కలం కాగితంపై వ్రాసే కన్నీటి గాథ
మన గుండెల్లో చెక్కే హక్కుల శాసనం..!

తరతరాలుగా చాటు మాటుగా
కాటువేసే కుల విషసర్పాన్ని
జ్ఞానమనే గురుడపక్షియై వేటాడిన విజేత!

అంటరానితనం నీడలా
వెంటాడినా ఎంతగా వేధించినా
ఆయన వెలుగు ప్రపంచాన్ని తాకింది...!

అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు శక్తి
అణగారిన వారి ఆశల ఆకాశం...!

అంబేద్కర్ ఒక పేరు కాదు
న్యాయమనే నిత్య గంగా ప్రవాహం...!

అంబేద్కర్ అడుగులు పడిన చోట
ఆత్మగౌరవ పుష్పాలు వికసించాయి...!

అంబేద్కర్ చూపిన దారిలో
సమానత్వ సూర్యోదయం మొదలైంది...!

జ్ఞాన జ్యోతిగా వెలిగిన అంబేద్కర్
కోట్లాది జనహృదయాల్లో చిరంజీవియే...!

అంబేద్కర్...
అందరివాడు..!
అందరికీ ఆత్మబంధువు...!

రచన:
కవి రత్న
సాహిత్య ధీర
సహస్ర కవి భూషణ్
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్



95814 19999
# చట్టం సాహితీ లోకం

## ఒకే గూడు గువ్వలు ఈ చిన్నారులు



ఒకే గూడు మొగ్గలల్లే
చిన్ని చిన్ని లేత పూల అల్లికలు
చిట్టి పొట్టి ఒకేరీతి చిన్నారిల సమూహం
ఒకే తరగతి బాలికలు నును లేత రోజాలు
అక్షరాలతో అమరిన పదజాలం
ఏకబిగిన చదువు లేత రామచిలుకలు
ముత్యాలలాంటి అక్షరాలు అలవోకగా
ముద్దు ముద్దుగ రాయు నేర్పరులు
ఎండాకాలం ఉదయం మేష్టారు చిన్ని కథలు
మనస్సు పెట్టి వింటూ ఆలోచించే చిన్నారి మేధావులు
చిన్ని చిన్ని లెక్కలు సులభంగా సాధించే నేర్పరులు
రంగు రంగుల చిత్రాల పుస్తకాలు ఆహ్లాదంగా
తిరగేసే మనస్సు పూసిన కిషోరాలు
రంగురంగుల స్కెచ్ పెన్సిళ్లతో అందమైన చిత్రాలు
బహుపసందుగా చిత్రీకరణలు కళ్ళు జిగేల్మను
మళ్ళీ మళ్ళీ రాదు ఈ బాల్యం
మీరంతా భావితరాల తారాజువ్వలు
విశ్వం తొలిపొద్దు ఉషోదయాలు

అపరాజిత్
సూర్యాపేట



